క్లుప్తంగా

విద్యా సామగ్రి పంపిణీ

పావగడ: పేద విద్యార్థుల విద్యా ప్రగతికి త్వరలోనే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుంటామని తాలూకా రెడ్డి జన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి తెలిపారు. తాలూకా లోని బెళ్లిబెట్లులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో బుధవారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు.

వేమన జయంతి వేడుకల నిర్వహణపై సమావేశం

పెనుకొండ: వేమన జయంతి వేడుకల గురించి వేమన సంక్షేమ సంఘం నాయకులతో బుధవారం సబ్‌కలెక్టర్ కార్తీక్ చర్చించారు. ఈనెల 19న మహాకవి యోగి వేమన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా జీఓ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వేమన సంక్షేమ సంఘం నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, అధికారులు పాల్గొనే విధంగా చూడాలని కోరారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి జేఏసీ క్యాలెండర్ విడుదల చేసారు.

సమస్యలు పరిష్కరించండి

పెనుకొండ: హమాలీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం హమాలీలు సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్తీక్‌కు వినతిపత్రం అందించారు. సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశులు, రమేష్, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఉద్యోగుల నిరసన

పెనుకొండ: విద్యుత్ పెండింగ్ బిల్లులు వసూలుకు కురుబవాండ్లపల్లికి వెళ్లిన ట్రాన్స్‌కో సిబ్బందిని దుర్భాషలాడిన సర్పంచ్ నాగమూర్తిపై చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఉద్యోగులు బుధవారం పట్టణంలో నిరసన తెలిపారు. అనంతరం సీఐ కరుణాకర్‌కు ఫిర్యాదు చేశారు.

కారు బోల్తా



పరిగి: మండలం పరిధిలోని కొడికొండ చెక్ పోస్టు – శిరా నేషనల్ హైవేపై ఓ కారు (ఏపీ39ఎస్ఎస్ 3682) బుధవారం సాయంత్రం బోల్తా పడింది. హిందూపురం నుంచి మడకశిర వైపు వెళ్తున్న కారు పరిగి సమీపంలోని పైడేటి రోడ్డు పక్కన ఉన్న ఓ భారీ కల్వర్టు వద్ద అదుపు తప్పింది. 20 అడుగుల లోతులో వారు ప్రయాణిస్తున్న కారు పడిపోయింది. అయితే అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు స్వల్పగాయాలతో బయట పడినట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను హిందూరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

విద్యార్థినులకు ముగ్గుల పోటీ

లేపాక్షి: లేపాక్షిలోని నీలం సంజీవరెడ్డి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థినులకు బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించారు. ప్రధానోపాధ్యాయుడు గిరిష్, తదితరులు పాల్గొన్నారు.

కె.శివరంలో 'జలకళ'

అమరాపురం: మండలంలోని రైతులకు వైఎస్సార్ జలకళ పథకం వరమని ఎంపీపీ ఈరన్న అన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని కె.శివరం గ్రామ పొలంలో రైతు అమరీష్‌బాబు పొలంలో వైఎస్సార్ జలకళ పథకం కింద బోరు బావిని తవ్వించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సజావుగా అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు

పెనుకొండ: పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగిన అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు సజావుగా జరిగాయి. పెనుకొండ, మడకశిర, హిందూపురం, పుట్టపర్తి, గోరంట్ల మండలాలకు సంబంధించి 15 అంగన్‌వాడీ పోస్టులకు గాను 35 మంది అభ్యర్థులు హాజరైనట్లు సీడీపీఓ శాంతలక్ష్మి తెలిపారు. అలాగే నాలుగు మినీ అంగన్‌వాడీ పోస్టులకు సంబంధించి ఆరుగురు అభ్యర్థులు హాజరయ్యారన్నారు. సబ్‌కలెక్టర్ కార్తీక్, డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి, పీడీ లక్ష్మీకుమారి, సీడీపీఓలు రెడ్డిరమణమ్మ, నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

కరుణించు మారెమ్మా ..

రొళ్ల: మండల పరిధిలోని టీడీ పల్లి గ్రామం ఇందిరమ్మ కొత్త కాలనీ సమీపంలోని జాజగిరి కొండలో వెలసి ఆదిశక్తి మారెమ్మదేవి ఉత్సవ విగ్రహాన్ని బుధవారం భక్తులు ఘనంగా ఊరేగించారు. మారెమ్మ ఉత్సవ విగ్రహాన్ని గ్రామం నడిబొడ్డున కూర్చోబెట్టి విశేష పూజలు చేశారు. మహిళలు వడిబియ్యం, కొత్త వస్త్రాలను అందించి మొక్కులు తీర్చుకున్నారు.



మారెమ్మను ఊరేగిస్తున్న భక్తులు



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు శాంతకుమారి. వీరిది హిందూపురంలోని అంబేద్కర్ నగర్. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.6 లక్షలు విలువ చేసే స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు, అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ ద్వారా మొత్తం రూ.8.50 లక్షలకు పైగా లబ్ధి చేకూరింది. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు అండగా ఉంటామని శాంతకుమారి తెలిపారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు లలితమ్మ, రొళ్ల మండలం టీడీ పల్లి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లలితమ్మ కుటుంబానికి రూ.1,47,331 లబ్ధి చేకూరింది. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో మాలాంటి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాయని లలితమ్మ కొనియాడారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు హరిజన రామాంజినప్ప, వీరిది తురకలాపట్నం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల ద్వారా వీరి కుటుంబం రూ.3.22 లక్షలు లబ్ధి పొందింది. దీంతో ముఖ్యమంత్రి జగనన్న మేలు జన్మలో మరువబోమని రామాంజినప్ప హర్షం వ్యక్తం చేశారు.

పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు



రొద్దం: జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



రొళ్ల: టీడీ పల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



హిందూపురం: గడప గడప మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

- పక్కాగా పథకాలు అమలు చేస్తుండటంపై లబ్ధిదారుల హర్షం

రొళ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలతో పేదలకు కొండంత భరోసా కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బీజీ హళ్లి సచివాలయం పరిధిలోని టీడీ పల్లి, జీజీ హట్టి గ్రామాల్లో రెండో రోజు ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరిస్తూనే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కొత్త కాలనీలో ఇళ్లపై వేలాడుతున్న 11 కేవీ విద్యుల్ లైన్ మార్చాలని స్థానికులు విన్నవించారు. అలాగే మారుమూల ప్రాంతం కావడంతో సెల్‌ఫోన్ల సిగ్నల్స్ లేకపోవడంతో అత్యవసర సమయంలో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని విన్నవించారు. ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని, వైస్ ఎంపీపీ రత్నమ్మ, సర్పంచ్ సదాశివప్ప, సచివాలయం కన్వీనర్ ముదుపేగౌడు, సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ ఆంజినేయులు, ఎస్ఐ వెంకటరమణ, నాయకులు మహంతేష్, హనుమంతరాయ, ఈశ్వరప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: 'ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు.. ఆయన పరిపాలనకు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలనకు ఎంత తేడా ఉందో గుర్తించండి' అని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తురకలాపట్నం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ ఫలాల లబ్ధిని వివరించి లబ్ధిదారులకు బుక్‌లెట్లను అందజేశారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం తురకలాపట్నం గ్రామ సచివాలయాని ఎమ్మెల్యే శంకరనారాయణ తనిఖీ చేశారు.తర్వాత పావగడ–పెనుకొండ ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనంతచారి, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, ఎంపీపీ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యురాలు మాధవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, కలిపి సింగిల్ విండో చైర్మన్ కేపీ శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రాజ్‌గోపాల్‌రెడ్డి, వజీర్, స్థానిక నాయకులు డి.శ్రీనివాసులు, చక్కిరరెడ్డి, నాగభూషణరెడ్డి, రమేష్, శేఖర్, ముబార్‌ఖాన్, నాగేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: జన సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ధ్యేయమని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని 27వార్డు కౌన్సిలర్ నాగేంద్రమ్మతో కలసి అంబేడ్కర్‌నగర్, సూరప్పకట్ట ప్రాంతాల్లో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరిస్తూనే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొళాయిలు, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పనిచేస్తోందన్నారు. టీడీపీ నాయకుల కుటుంబాలకు సైతం లబ్ధిచేకూరిందన్నారు. త్వరలోనే రూ.20 లక్షలతో 27వార్డులో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. బాగా చదువుకోవాలంటూ పాఠశాల విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు ముస్తక్, అయుబ్, జయరాముడు, మల్లికార్జున, గిరి, కోఆప్షన్ సభ్యులు రహమత్, నాగమణి, నాయకులు లతీఫ్, మన్సూర్, ఆనంద్‌రెడ్డి, సునీల్, శివశంకర్‌రెడ్డి, నరసింహులు,శివ తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్ జలకళ' రైతులకు వరం



వైఎస్సార్ జలకళ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిరరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఉచిత జలకళ పథకం చిన్న, సన్నకారు రైతులకు వరం లాటిందని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. గుండుమలలో రైతు తిమ్మప్ప పొలంలో బుధవారం ఎమ్మెల్యే తిప్పేస్వామి వైఎస్సార్ ఉచిత జలకళ పథకాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారన్నారు. అర్హత ఉన్న రైతులకు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా బోరు వేయిస్తూ రైతు ఆర్థిక సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం గుండుమలలోని వడిసిలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎంపీపీ కవిత, సింగల్ విండో అధ్యక్షుడు రామిరెడ్డి, వైస్ ఎంపీపీ మూర్తి, శ్రీరామరెడ్డి, డైరెక్టర్ నాగరాజు, మాజీ ఎంపీపీ బజ్జప్ప, మాజీ ఎంపీటీసీ నాగేంద్ర, జయరాజ్, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, నాయకులు జయప్ప, మల్లికార్జున, నాగరాజునాయక్, మెంబర్ జయప్ప, చిగతిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

● సెలవులొచ్చాయోచ్!





ఏపీఆర్ఎస్ నుంచి బయలుదేరి వెళ్తున్న విద్యార్థులు, ఆటోలో ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు

రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ఈనెల 12 నుంచి 18 వరకూ ప్రకటించడంతో బుధవారం పరిగి మండలంలోని విద్యాలయాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ప్రధానంగా కొడిగెనహళ్లి ఏపీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలతో పాటూ ఏపీఆర్‌జేసీ, దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ విద్యార్థులు తమ లగేజీ సర్దుకుని తల్లిదండ్రులతో కలిసి సంతోషంగా తమ ఊళ్లకు వెళ్లారు. – పరిగి

వడ్డెర్లు అన్ని రంగాల్లో రాణించాలి

- వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లప్ప
- ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



మాట్లాడుతున్న ఎల్లప్ప

అమరాపురం: వడ్డెర్లు అన్ని రంగాల్లో రాణించాలని వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లప్ప, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరాయప్ప, కార్యదర్శి మీసాల రంగన్న పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వీరాపురం గ్రామంలో స్వాతంత్య్ర సమరయోధుడు, అమరవీరుడు వడ్డె ఓబన్న జయంతి ఉత్సవాన్ని శ్రీరామ వడ్డెర్ల యువక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హిందూపురం: స్థానిక కొల్లకుంట గ్రామంలో బుధవారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలకు తిరుమల డీఎస్పీ వేణుగోపాల్ అతిథిగా హాజరయ్యారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. వడ్డేర సంఘ నాయకులు నాగరాజు, అశ్వర్థప్ప, రమేశప్ప తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండలంలోని మద్దిపిలో స్వాతంత్య్ర సమరయోధుడు, వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డెర్ల సంఘం నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అంజనప్ప, సుబ్బరాయప్ప, ఆదినారాయణప్ప, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వడ్డే ఓబన్న జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు అశోక్, వెంకటేష్, లక్ష్మయ్య, శివప్ప, అంజి, సూరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధి చేకూరినా విమర్శించడం తగదు



టీఎన్ఎస్ఎఫ్ నాయకుడికి సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

రొద్దం: మండల పరిధిలోని తురకలాపట్నం గ్రామంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు హరికృష్ణ కుటుంబానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.2,69,000 లబ్ధిచేకూరింది. అయితే బుధవారం ఎమ్మెల్యే శంకరనారాయణ గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా హరికృష్ణ నివాసం వద్దకు వెళ్లారు. అయితే తమకు, తమగ్రామానికి ప్రభుత్వం ఏ లబ్ధి చేయలేదని హరికృష్ణ ఆరోపించడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధి పొందిన వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను అందించారు. లబ్ధి పొందినా ఏమీ చేయలేదనడం సరికాదని మండిపడ్డారు. వివిధ పథకాల ద్వారా రూ .14.50 కోట్లను అందజేశామని, అవసరమైతే సచివాలయానికి వెళ్లి తెలుసుకోండని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పరిగి: మండలంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి పైడేటి ప్రభాకర్ తండ్రి, ఎంపీపీ సవిత మామ చిక్కీరప్ప గారి రామప్ప అనారోగ్యంతో ఇటీవలే పైడేటిలో చనిపోయారు. బుధవారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పైడేటిలో రామప్ప వైకుంఠ సమారాధనలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

గోరంట్ల: పట్టణంలోని నాల్గవ వార్డులో గురువారం మధ్యాహ్నం 1 గంట నుంచి ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రఘునాథగుప్తా తెలిపారు.

రొళ్ల: మండలంలోని బీజీ హళ్లి సచివాలయం పరిధిలోని మల్లసముద్రం, అగ్రహారం గ్రామాల్లో గురువారం ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ సదాశివప్ప తెలిపారు.

రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షునికి సన్మానం

పెనుకొండ: రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు జీఎం శేఖర్‌ను స్థానిక బీజేపీ నాయకులు బుధవారం సన్మానించారు. ఇటీవల రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా శేఖర్ నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని సర్వశెట్టి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఓ సమావేశంలో ఆయన్ను ఘనంగా సన్మానించారు. రామాంజినేయులు, రామకృష్ణ, సూర్యనారాయణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

జేడీఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

పావగడ: తాలూకాలోని ఎన్ హొసహళ్లికి చెందిన జేడీఎస్ నాయకులు తిమ్మారెడ్డి, రామరెడ్డి, అక్కమ్మనహళ్లికి చెందిన గోపాల్, లక్ష్మణ్ణ, చలపతి, శివణ్ణ, పావగడకు చెందిన నాగరాజు జేడీఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచుకున్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగిన చేరికల కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

హిందూపురం టౌన్: స్థానిక వాసవీక్లబ్, వాసవీ విన్నర్స్ పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఎస్‌డీజీఎస్ కళాశాల మైదానంలో ముగ్గుల పోటీలు, భోగి పళ్లలో పిల్లలకు ఆశీర్వాదం, భోగి మంటలు, పొంగల్ తయారీ, గాలిపటాలు ఎగురవేయడం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. వాసవీక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు దాసా సందేష్, అంతర్జాతీయ డైరెక్టర్ కట్టా అమర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ దాసా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా.. హుషారుగా..



కల్లుమర్రి చెరువు కింద వరినాట్లు నాటుతున్న కూలీలు



నాటేందుకు వరి పైరును పొలంలో వేసిన దృశ్యం

మడకశిరరూరల్: మండలంలోని చెరువుల కింద ఆయుకట్టు భూముల్లో ఉత్సాహంగా రైతులు వరి సాగు చేస్తున్నారు. నీళ్లు సమృద్ధిగా ఉండటంతో ఇన్నేళ్లు బీడుగా ఉన్న ఆయకట్టు భూముల్లో వరినాట్లు వేస్తున్నారు. మడకశిర మండలంలోని కల్లుమర్రి చెరువు కింద, మణూరు, ఉప్పిడిపల్లి, కల్లుమర్రి, హరేసముద్రం, మడకశిర, వైబీహళ్లి ,జీవీపాళ్యం. గౌడనహళ్ళి, ఆమిదాలగొంది, ఛత్రం , చందకచెర్లు, చెరువులు, కుంటలు నిండి మరువలు ప్రవహించడంతో వేలాది ఎకరాల ఆయుకట్టు భూముల్లో రైతులు వరి, వేరుశనగ, రాగి, మొక్కజొన్న, మిరప తదితర పంటలను సాగు చేస్తున్నారు.

అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

హిందూపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఎలాంటి వివక్ష లేకుండా అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు చేపడతామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ముద్దిరెడ్డిపల్లిలోని 36వ వార్డు (టీడీపీ కౌన్సిలర్ వార్డు) లో రూ.8 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి చైర్‌పర్సన్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ జయరాముడు, టీడీపీ కౌన్సిలర్లు మహాలక్ష్మి, రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

సజావుగా చేపల చెరువు వేలం

గుడిబండ: మండల పరిధిలోని మందలపల్లి గ్రామ పంచాయతీలోని చిక్కోర చెరువులో చేపలు పట్టుకునేందుకు సర్పంచ్ అశ్వత్థ్, ఈఓఆర్‌డి నాగరాజునాయక్ అధ్వర్యంలో బుధవారం వేలం నిర్వహించారు. నవీన్ అనే వ్యక్తి రూ.48,000కు వేలాన్ని దక్కించుకున్నట్లు తెలిపారు. అలాగే సీసీ గిరి పంచాయతీలోని భైరేపల్లి చెరువులో చేపలు పట్టుకునేందుకు సర్పంచ్ యంజారేగౌడు, ఈఓఆర్‌డీ నాగరాజు నాయఖ ఆధ్వర్యంలో వేలం జరిగింది. హనుమంతారాయప్ప అనే వ్యక్తి రూ.1,62,000కు వేలం దక్కించుకున్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

రొళ్ల: గ్రామాల్లో వ్యాధులు ప్రబల కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని టీడీ పల్లి గ్రామంలో మడకశిర మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పోస్టర్లను విడుదల చేశారు.అనంతరం అధికారులతో కలిసి గ్రామ పుర వీధుల గుండా ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డీ కృష్ణప్ప, సర్పంచ్ సదాశివప్ప తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం వడ్డించాలి

మడకశిరరూరల్: మండల పరిధిలోని హరేసముద్రం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓ భాస్కర్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని నిర్వాహకులను ఆదేశించారు.

సచివాలయాల తనిఖీ

సోమందేపల్లి: మండలంలోని తుంగోడు గుడిపల్లి, సోమందేపల్లిలోని గ్రామ సచివాలయాలను బుధవారం సాయంత్రం డీఎల్‌డీఓ శివారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు కచ్చితంగా యూనిఫాం ధరించాలని, అలాగే బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఈఓఆర్డీ నాగరాజురావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయండి

పావగడ: హోబళి వ్యాప్తంగా బూత్ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ రాజ్య ప్రధాన కార్యదర్శి కేఎస్ నవీన్ పిలుపునిచ్చారు. వైఎన్ హొసకోటలో బుధవారం నిర్వహించిన బూత్ విజయ అభియానను ఆయన ప్రారంభించారు. నాయకులు రవిశంకరనాయక్, కొత్తూరు హనుమంతరాయప్ప, లాయర్ కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.